జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం | 24 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 7

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి ):**

జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అధికారులు పూర్తిస్థాయిలో సహకరించి టీవ్ స–ఐపాస్, టీప్రైడ్ కింద అర్హమైన పరిశ్రమలకు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన టీఎస్ –ఐపాస్, జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని అధికారులతో కలిసి నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. పరిశ్రమల స్థాపనకు జిల్లా ఎంతో అనుకూలంగా ఉందని, దీంతో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలను స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారన్నారు. వారికి అన్నిరకాల అర్హతలుంటే త్వరితగతిన

మిగతా 2లో...



# సిరుల మాగాణికి...
# శతకోటి వందనాలు..

**ఘనంగా సింగరేణి 136 ఆవిర్భావ దినోత్సవం వేడుకలు**

**పాల్గొన్న సంస్థ సీఎండి, జిల్లా కలెక్టర్, ఎస్పీ**

**వేడుకలకు ఆకర్షణగా నిలిచిన ముగ్గురు సివిల్ సర్వెంట్లు**

**సంస్థ స్థితిగతులపై సందేశం ఇచ్చిన సీఎండి ఎన్. బలరాం**

**కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23, (ప్రజాజ్యోతి ):**

135ఏళ్ల ఘన చరిత్ర కలిగిన సిరుల మాగాణి సింగరేణికి శతకోటి వందనాలు అని సంస్థ సీ అండ్ ఎండి ఎన్.బలరాం ఐఆర్ఎస్, భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ లు ఉద్ఘాటించారు. సింగరేణి సంస్థ 136వ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో వేడుకలను యాజమాన్యం అంగరంగ వైభవంగా నిర్వహించింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా సంస్థ సీఎండీ, జిల్లా కలెక్టర్, ఎస్పీ, సంస్థ డైరెక్టర్లు హాజరయ్యారు. సోమవారం ఉదయం సింగరేణి రన్ తో ప్రారంభించిన ఈ వేడుకలు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలతో ముగిశాయి. గత ఏడాది కాలంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సింగరేణియులకు ప్రోత్సాహకంగా అతిథులు బహుమతులను అందించారు. ఇందులో భాగంగా వేడుకను ఉద్దేశిస్తూ సంస్థ సీఎండి ఎన్. బలరాం మాట్లాడారు. త్యాగానికి మారుపేరుగా నిలుస్తూ.. సంక్షేమంలోనూ, ప్రగతిలోనూ, వ్యాపార విస్తరణ లోనూ దేశంలోనే

మిగతా 2లో...



# సింగరేణి పుట్టినిల్లుకు ధోకా లేదు

**-సింగరేణి అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం**

**ఇల్లందు, డిసెంబర్ 23, ప్రజాజ్యోతి:**

సింగరేణి పుట్టినిల్లయిన ఇల్లందు ఏరియాకు ఎలాంటి డోకా లేదని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. సోమవారం స్థానిక జెకె కాలనీలోని బ్లాక్ డైమండ్ గ్రౌండ్ లో జరిగిన 135వ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ ను కట్ చేసి అందరికి సింగరేణి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరేణి అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లు నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. 1889లో ఇల్లందులో బొగ్గు నిక్షేపాలు కనుగొవడం జరిగిందని తెలిపారు. సిరుల తల్లి సింగరేణికి పుట్టినిల్లయిన

మిగతా 2లో...

## దశల వారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**నియోజకవర్గ వ్యాప్తంగా 30 వేల మంది అర్హులు ఉన్నటువంటి అంచనా... ఎమ్మెల్యే జారె**



**అశ్వారావుపేట, డిసెంబర్ 23, ప్రజాజ్యోతి:**

దశలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఇందిరమ్మ ఇంటి నమూనా నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 57,629 మంది దరఖాస్తు చేసుకున్నారని వారిలో సుమారు 30 వేల మంది అర్హులు ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. అర్హులైన ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విడతల వారీగా ప్రతి ఒక్కరికి ఇంటి నిర్మాణానికి నిధులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తహసిల్దార్ కృష్ణప్రసాద్ గృహ నిర్మాణ డి ఈ సుబ్రహ్మణ్యం కాంగ్రెస్ నాయకులు జూపల్లి ప్రమోద్ , మొగళ్ళపు చెన్నకేశవరావు, సత్యనారాయణ చౌదరి, మిండా హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## 31లోపు వైద్యశాల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలి

**-ఏమైనా పరికరాలు అవసరం ఉంటే మంజూరు చేస్తాం**

**-మాతా శిశులపై ప్రత్యేక దృష్టి**

**-ఎవరైనా సక్రమంగా పనిచేయకపోతే చర్యలు తప్పవు : జిల్లా కలెక్టర్**



**ఇల్లందు, డిసెంబర్ 23, ప్రజాజ్యోతి:**

డిసెంబర్ 31లోపు టిజియంఐడిసి నిధులతో చేపట్టిన వైద్యశాల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వీ. పాటిల్ సూచించారు. సోమవారం ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలో జరుగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించి కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యశాల మరమ్మత్తు పన్నులలో నాణ్యత ప్రమాణాలు పాటించలేదని, కాలయాపన చేయకుండా పల్లెను పూర్తి చేయాలని ఆదేశించారు. కొత్త సంవత్సరంలో ఏమైనా

మిగతా 2లో...

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



(మొదటి పేజీ తరువాయి...)

అనుమతులివ్వాలని సూచించారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా టీఎస్–ఐపాస్, టీప్రైడ్ కింద పీఎం ఈజీపి, పీఎం ఎఫ్ఎంఈ, ముద్ర రుణాలు వంటి పథకాలు, డీఆర్డీఏ ద్వారా మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా పరిశ్రమలు స్థాపించాలన్నారు. టీ ప్రైడ్ పథకం ద్వారా 35 శాతం మరియు 45శాతం సబ్సిడీ పొందవచ్చు అన్నారు. అలాగే టీఎస్ఐ–పాస్ కింద పరిశ్రమలకు కావాల్సిన వివిధ అనుమతులు మంజూరు, పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో మినీ రైస్ మిల్ లు, చేపల పెంపక యూనిట్లు, ఆయిల్ ఫార్మ్స్, మేజ్ పరిశ్రమలు, కులవృత్తులకు చేయూత, రవాణా వాహనాలు తదితర పరిశ్రమంలో జిల్లా లో ఏర్పాటు చెయ్యాలని తద్వారా గిరిజనులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు. అదేవిధంగా అశ్వాపురం భారజాల కర్మాగారం అణు జల ఉత్పత్తి అనంతరం మిగిలిన నీటిని వృధాగా వదిలేస్తున్నారని, ఆ నీటిలో ఎంతో పోషక విలువలతో కూడుకుని ఉంటాయి కాబట్టి ఆ నీటి ఉపయోగంతో మినరల్ వాటర్ ప్లాంటును స్థాపించడం ద్వారా స్థానిక గిరిజనులు అభివృద్ధి చెందవచ్చు అన్నారు. అదేవిధంగా కర్మాగారంలో ఫ్లైయాష్ ను ఉపయోగంతో ఇటుకల తయారీ పరిశ్రమలను నెలకొల్పటానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం గిరిజనులకు అందించే రుణాల పైన అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి తిరుపతయ్య, ఐపిఓ పృథ్వి, జిల్లా ఫైర్ అధికారి క్రాంతి కుమార్, జిల్లా మైనింగ్ అధికారి దినేష్, ఎల్ డి ఎం రామ్ రెడ్డి, గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ అధికారి రమేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 31లోపు వైద్యశాల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలి



(మొదటి పేజీ తరువాయి...)

పరికరాలు అవసరం ఉంటే మంజూరు చేస్తామన్నారు. మాతా, శిశులపై ప్రత్యేక దృష్టి సాధించినట్లు తెలిపారు. ఎవరైనా సక్రమంగా పనిచేయకపోతే వారిపై విచారణ నిర్వహించి తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలను ఒక స్థాయికి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా నూతన వైద్యశాల భవన నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. ఇల్లందులోని సింగరేణి స్థలాలను పరిశీలించినట్లు తెలిపారు. ఇల్లందు వైద్యశాలలో వైద్యులు పూర్తిస్థాయిలో ఉన్నారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కష్టపడి పనిచేసే వైద్యులు, సిబ్బందిని ఎవరు ఇబ్బందులకు గురి చేయవద్దని, అలా చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కష్టపడే వారికి మీడియా సలహాలు, సూచనలు ఇవ్వాలని, వైద్యులు, సిబ్బందిని ఇబ్బందులు గురి చేస్తే పని చేసే పరిస్థితి ఉండదని గుర్తుంచుకోవాలన్నారు. అనంతరం మండలంలోని పూబెల్లి గ్రామంలో పర్యటించి పూబెల్లి చెరువును పరిశీలించారు. పూబెల్లి చెరువును పర్యాటకంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. పూబెల్లి చెరువును పర్యాటకంగా చేసేందుకు కావలసిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే ములుగులో ఉన్న చెరువు పర్యాటక కేంద్రాన్ని సందర్శించాలని సూచించారు. పూబెల్లి చెరువులో సైకిలింగ్, బోర్డింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా. రవిబాబు, డా. హర్షవర్ధన్, పలువురు వైద్యులు, సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# సిరుల మాగాణికి శతకోటి వందనాలు

(మొదటి పేజీ తరువాయి...)

నెంబర్ వన్ గా నిలిచిన సింగరేణి సంస్థలో పనిచేసే అవకాశం రావడం మన అందరి అదృష్టంగా భావిద్దామని ఉద్యోగులతో అన్నారు. 135 ఏళ్ల మహోన్నత చరిత్ర కలిగిన సింగరేణి మరో నూరేళ్లపాటు ఇదేవిధంగా వర్ధిల్లాలని, అందుకు సింగరేణియులంతా సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నాన్నరు. ఇప్పటివరకు దక్షిణ భారతదేశం మొత్తానికి బొగ్గు అందించే ఏకైక ప్రభుత్వ రంగ సంస్థగా సింగరేణి ఏక చత్రాధిపత్యం వహించిందని, రాబోయే రోజులు ఇందుకు భిన్నంగా పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. దేశ విద్యుత్ అవసరాల రీత్యా బొగ్గు ఉత్పత్తిని మరింతగా పెంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వాలు ప్రవేట్ సంస్థలకు కూడా అవకాశం కల్పిస్తుందని అన్నారు. దీనికై చట్టాల్లో ప్రత్యేకమైన మార్పులు చేసిందని, కొత్త బొగ్గు బ్లాకులను వేలంపాట ద్వారా కేటాయిస్తుందని తెలిపారు. దీంతో మనం దేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు బొగ్గు ఉత్పత్తి సంస్థలతో సింగరేణి పోటీ పడే పరిస్థితి నెలకొంటుందని హెచ్చరించారు. రాబోయే పోటీ మార్కెట్లో మనం నిలబడగలిగితేనే సంస్థ సుస్థిరంగా మరో పది కాలాలపాటు ముందుకు వెళ్తుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే సంస్థ స్థితిగతులను మార్చేందుకు రాష్ట్రప్రభుత్వం ఎంతో తోడ్పాటునిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఎల్లవేళలా సంస్థ అభివృద్ధి, విస్తరణ కోసం అనేక దిశనిర్దేశాలు చేస్తున్నారన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో..మన సామర్థ్యాన్ని ఎలా పెంచుకోవాలి..? బొగ్గు ఉత్పత్తి ఖర్చులు ఏ విధంగా తగ్గించుకోవాలి..? అనే అంశాలను పరిగణలోకి తీసుకొని ముందుకు సాగాలని తెలిపారు. ప్రధానంగా సింగరేణి కార్మికులలో పని సంస్కృతి మారాలని అభిప్రాయపడ్డారు. 8 గంటల పని సమయాన్ని



పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. బొగ్గు తవ్వకాలకే పరిమితం కాకుండా సంస్థ థర్మల్, సోలార్, ఫ్లోటింగ్ విద్యుత్ తయారీ వైపు వేగంగా అడుగులు వేస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో సోలార్ పద్ధతి ద్వారా సుమారు 1500 మెగావాట్ల ప్లాంట్లను ఏర్పాటు చేయాలని యాజమాన్యం నిర్ణయించింది అన్నారు. నైని ఓపెన్ కాస్ట్ త్వరలో ప్రారంభమవుతుందని, వీటితోపాటు వీకే 7 (కొత్తగూడెం), రొంపేడ్ )ఇల్లందు), గోలేటి ఓపెన్ కాస్ట్ల కు సంబంధించి మిగిలిన అనుమతులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. నృత్య విభాగం, మ్యాజిక్ షో, గాయకులచే పాటలు అన్ని సమకూరాయి. మహాభారతంలోని మహావీరుడు కర్ణుడి పాత్రతో సివిల్ డీజీఎం రాజశేఖర్ అందరిని అలరించారు. ఒకే వేదికపై ముగ్గురు సివిల్ సర్వెంట్ అధికారులు పాల్గొనడం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ పా, ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ జి. వెంకటేశ్వర్ రెడ్డి, డైరెక్టర్ ఈ అండ్ ఎం, ఆపరేషన్ సత్యనారాయణ రావు , వివిధ సంఘాల ప్రతినిధులు , సింగరేణి అధికారులు , కార్మికులు , పరిసర ప్రాంత ప్రజలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## గనులు, ఘనులకు.. గుర్తింపేది..?

సింగరేణి 136వ వసంతంలోకి అడుగేడినందుకు జరుపుకున్న వేడుకలలో సంస్థవ్యాప్తంగా ఉన్న ఉత్తమమైన గనులు, సంస్థ ఇన్నేళ్లపాటు దేదీప్యమానంగా వెలుగొందుతున్నందుకు చీకటి మయమైన ఘనులకు గుర్తింపు కరువైంది. గత రెండు దశాబ్దాలుగా సంస్థ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్న యాజమాన్యం.. అసలు ఈ సంస్థ ఇంతటి పురోగతి చెందడానికి శతాబ్ద కాలంలో దోహద పడిన ఉత్తమమైన గనుల అంతర్గత చిత్రాలను సమీకరించి నేటి జెంటిల్ "మెన్" కార్మికులకి చూపిస్తే బాగుండేదని పలువురు భావిస్తున్నారు. ఆనాటి కాలంలో బొగ్గు తవ్వకాలు జరిపే ప్రక్రియ, భూ గర్భ గనుల పరిస్థితి, కార్మికుల జీవన విధానంను యానిమేషన్ పిక్చర్స్ రూపంలో ప్రదర్శిస్తే.. సింగరేణి కార్మికుల చెమటను "సేద్యం" అన్న పదంతో ఎందుకు పోలుస్తారో నేటి బలవంతులైన యువ కార్మికులకు సఫలీకృతమవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అన్నివసతులతో..సకల సౌకర్యాలతో..అధునాతన అంధులుగా వ్యవహరిస్తున్న నేటి సింగరేణి సిఫాయిలకు, ఆనాటి వలస పాలనలో విధులు నిర్వహించిన చీకటి సూర్యుల బతుకులు చిత్రింపజేస్తేనైనా చలనం మొదలవుతుందేమోనని కొందరు ఆకాంక్షిస్తున్నారు. ప్రమాద భద్రతకు భరోసా లేని నాడు, ప్రమాదం పొంచి ఉందని, ప్రాణ నష్టం జరుగుతుందని తెలిసిన నాడు ఎంతోమంది కార్మికులు, అధికారులు ప్రాణాలు ఒడ్డీ విధులు నిర్వహించారు. సంస్థ ఇంతటి పురోగతి చెందడానికి తొలినాళ్లలో అధికారులు ఎన్నో సంస్కరణలు చేశారు. అలాంటి ఘనులను గుర్తించి వారి చిత్రాలను సమీకరించి నేటి ఆధునిక తెరల పైకి చూపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. పరిస్థితులు మారాలి అని కేవలం ఉపన్యాసాల ద్వారానో, సర్క్యులర్ రూపంలో జారీ చేస్తే సరిపోదు. 1886 నుండి మొదలుకొని ప్రతి దశాబ్ద కాలంలో మారిన పరిస్థితులను యానిమేషన్ రూపంలో రూపొందించి నేటి సమాజానికి అందరికీ తెలిసేలా ప్రదర్శించాలి. అయితేనే యువ కార్మికులతో బేరాసారాలాడుతూ ఇస్త్రీ చొక్కా నలగకుండా విధులు నిర్వహిస్తున్న నేటి కార్మిక సంఘం నేతలకు పోరాడే పటిమలు మెరుగుపడతాయి. ప్రతి ఏటా సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకునేందుకు యాజమాన్యం సుమారు 40 లక్షల రూపాయల వరకు వెంచిస్తోంది. అందులో కేవలం 5 శాతం ఖర్చుతో ఈ యానిమేషన్ లఘు చిత్రాలను అందించవచ్చు. ఇలా ఏర్పాటు చేయడం ద్వారా ఆనాటి వాస్తవిక పరిస్థితులను నేటి యువ కార్మికులకు కళ్ళకు అద్దినట్టు చూపించవచ్చు. దీంతో పని సమయాన్ని పూర్తిగా వినియోగించుకోవడంలో విఫలమవుతున్న ఉద్యోగులకి పని సంస్కృతిలో మార్పులు తెచ్చే అవకాశం ఉంటది. దీంతోపాటు ఆనాటి చరిత్రను, ప్రత్యేకమైన గనులను, సంస్థ ఉన్నతికై పోరాడిన ఘనులను భావితరాల వారికి తెలపవచ్చు.

# సింగరేణి పుట్టినిల్లుకు ఢోకా లేదు

(మొదటి పేజీ తరువాయి...)

ఇల్లందు భవిష్యత్ కోసం చింతించాల్సిన అవసరం లేదని, నూతన జెకె 5 ఓసి పొడగింపు ప్రాజెక్ట్ తో మరల కళ వస్తుందని తెలిపారు. 1975 సంవత్సరంలో సుమారుగా 15 వేలకు కార్మికులతో కళకళలాడేదని పేర్కొన్నారు. నేడు సుమారుగా 600 లకు పైగా ఉండడం బాధకరమన్నారు. కోయగూడెం పిట్ 3 ని యాజమాన్యమే ప్రారంభించాలని కోరారు. ఇల్లందు ఏరియాలో భూగర్భగని ప్రారంభించేందుకు కృషి చేయాలన్నారు. జెకె5 ఓసి ప్రాజెక్ట్ వల్ల ఎంతో మందికి ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఏరియా జియం మాట్లాడుతూ కోయగూడెం ఓసి పిట్ 3 ఆరోరా సంస్థకు కాంట్రాక్టు రావడం జరిగిందని, వారు చెల్లించిన డబ్బులను తిరిగి ఇవ్వాలని కోర్టును ఆశ్రయించినట్లు పేర్కొన్నారు. సింగరేణి వ్యాప్తంగా 21 భూగర్భ గనులు, 17 ఓసిలతో ఉత్పత్తి సాధించడం జరుగుతుందని







తెలిపారు. 2024–25 వార్షిక సంవత్సరానికి సంస్థ నిర్దేశించిన లక్ష్యాన్ని సాదించాలంటే రోజుకు 2.87 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఉత్పత్తితోపాటు కార్మికుల సంక్షేమానికి పెద్దపీడ వేస్తుందన్నారు. సింగరేణి సేవా సమితి ద్వారా టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్కులకు శిక్షణ ఇప్పించి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తుందన్నారు. కారుణ్య నియామకాల ద్వారా 220 మందుకి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. సిఎస్ఆర్ నిధుల ద్వారా సింగరేణి ప్రభావిత ప్రాంతాలు అభివృద్ధి కోసం నిధులను కేటాయించడం జరుగుతుందన్నారు. అనంతరం తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు వీసం రమ, మున్సిపల్ చైర్మన్ దుమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఎస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, అధికారుల సంఘం అధ్యక్షుడు శివప్రసాద్, గుర్తింపు సంఘ బ్రాంచ్ సెక్రటరీ యండి. నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘ ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, డివైజియం (పర్సనల్ )జీవి.మోహన్‌రావు, అధికారులు, కార్మికులు, సేవా సభ్యులు పాల్గొన్నారు.

# సేవాలాల్ బంజారా సంఘం నూతన జిల్లా కమిటీ ఎన్నిక

*లక్ష్మీదేవిపల్లి డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి ):–*



సేవాలాల్ బంజారా సంఘం 10వ వార్షికోత్సవ మహాసభ సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లి హైదరాబాదులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా కమిటీని రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కొర్ర మోతిలాల్ నాయక్, సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ చేతుల మీదుగా భద్రాద్రికొత్తగూడెంనూతనజిల్లాకమిటీని రాష్ట్ర మహాసభలో ప్రకటించారు. జిల్లాఅధ్యక్షుడిగానునావత్‌రాంబాబు నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ నందిని బాయ్, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడ శీను నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా భూక్య కుమార్ నాయక్, జిల్లా కార్యదర్శిగా బోడ మంగ్యా నాయక్, జిల్లా సహాయక కార్యదర్శి గూగుల్ శీను నాయక్‌లను రాష్ట్ర మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన జిల్లా అధ్యక్షుడు నునావత్ రాంబాబు నాయక్ మాట్లాడుతూ తనమీద నమ్మకంతో జిల్లాఅధ్యక్షుడుబాధ్యతలుఅప్పగించిన వ్యవస్థాపక అధ్యక్షుడు కొర్ర మోతిలాల్ నాయక్, రాష్ట్రప్రధానకార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ రాష్ట్ర కమిటీ నాయకులు కు ధన్యవాదాలు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీ లేని పోరాటం చేస్తానని భద్రాద్రి జిల్లాలో సేవాలాల్ బంజారా సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవిలాల్ నాయక్, పాలంచ మండల అధ్యక్షుడు బట్టు అశోక్ కుమార్ నాయక్ , టేకులపల్లి మండల అధ్యక్షుడు నాగరాజు నాయక్, బోడ గణేష్ నాయక్, లక్ష్మణ్ నాయక్, పండు నాయక్, సురేష్ నాయక్, రాము నాయక్ బావు సింగ్ నాయక్, రవి నాయక్, చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలి

### –సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### –సంబంధిత అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ వేణుగోపాల్

*కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి ):*



సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఆదేశించారు.

**–గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు..**

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని సైనిక్ పూరి రామాంజనేయ నగర్ కాలనీ వాసులు తమ కాలనీ నందుగల పల్లె ప్రకృతి వనం ఎదురుగా వున్న మూడు ప్లాట్లు గత 20సంవత్సరాలుగా ఖాళీగా ఉండటం వలన అవి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారినవి అని, సదురు ప్లాటు యజమానులు గత 16 సంవత్సరాలుగా పట్టించుకకోకపోవడం వలన ఆ యొక్క ప్లాట్లు అడవిని తలపించుచున్నాయని, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తగు చర్యలు తీసుకోవాల్సిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి ఈ సెక్షన్స్ సూపర్డెంట్ కు ఎండార్స్ చేశారు.

అశ్వాపురం మండలం మల్లెల మడుగు గ్రామానికి చెందిన బేతంపూడి పూర్ణ d/o చలమయ్య గత 25 సంవత్సరాలుగా ఆశ వర్కర్ గా విధులు నిర్వహిస్తూ MPHW(F) కోర్సును పూర్తి చేసి ఉన్నానని భద్రాచలం ఏరియా హాస్పిటల్ నందు అప్రెంటిస్ పూర్తిచేయుటకు అవకాశం కల్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి జిల్లా వైద్య శాఖ అధికారులకు ఎండార్స్ చేశారు.

.టేకులపల్లి మండలం బద్దుతండ గ్రామపంచాయతీకి చెందిన కత్తుల సురేష్ s/o ఎర్రయ్య బద్దు తండా, కుంటల్ల రెండు గ్రామ పంచాయతీ నందు ఒకే రేషన్ షాపు 667 రేషన్ కార్డుతో నడుస్తున్నదని అత్యధికంగా బద్ధతండ గ్రామపంచాయతీలో ఎక్కువ రేషన్ కార్డ్స్ ఉన్నాయని గత 1415 సంవత్సరాల నుండి ఐదు కిలోమీటర్ల దూరం కుంటల వెళ్లి రేషన్ బియ్యం తీసుకొస్తున్నామని మా బద్ధతండ గ్రామపంచాయతీ ప్రజల కష్టాలు చూసి ఆదివాసీ నిరుద్యోగమైన నాకు కొత్త రేషన్ షాప్ మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును తగు చర్యల నిమిత్తం పౌరసరఫరాల శాఖకు ఎండా చేశారు.

.చుంచుపల్లి మండలం త్రీ ఇంక్లైన్ గ్రామానికి చెందిన ధనలక్ష్మి డిగ్రీ వరకు చదువుకున్నానని కుటుంబ సమస్యలు చాలా ఎక్కువగా ఉన్నాయని నా ఆరోగ్య పరిస్థితి కూడా బాగోలేదని రామవరం మాత శిశు కేంద్రంలో ఏదైనా రాసే పని కల్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పనా అధికారికి ఎండార్స్ చేశారు.

. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని జ్యోతి నగర్ మూడవ వార్డులో నివాసం ఉంటున్న పేటేటి వెంకటేశ్వరరావు s/o సర్వేశ్వరరావు (లేటు ) 34 సంవత్సరాల క్రిందట సర్వే నెంబర్ 37/అ, 38/ఆ మింజు మీలే 469 చదరపు గజముల నివాస స్థలాన్ని కొనుగోలు చేసి స్వీయ అనుభవంలో రిజిస్ట్రేషన్ చేయించుకుని గృహాన్ని నిర్మించుకొని ఉంటున్నానని, ఇంటి ప్రక్కన 5-11-59 లో నివాసం ఉంటున్న సదరు వ్యక్తి నా ఇంటి స్థలంలో తన యొక్క స్థలం ఉందని, నన్ను ప్రతిరోజు మానసికంగా ద్వేషిస్తూ, వేధిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని కావున రిజిస్ట్రేషన్ దస్తావేజులు పరిశీలించి న్యాయం చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పాల్వంచ తాసిల్దార్ కు ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రధానిగా తెలుగు ఖ్యాతిని దేశవిదేశాల్లో చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి

*పాల్వంచ, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి ):*




భారతదేశ ప్రధానిగా తెలుగు ఖ్యాతిని దేశ విదేశాల్లో చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి పి.వి. నరసింహారావు అనీ రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు, భారత మాజీ ప్రధాని, బహుబాషాకోవిదులు తెలంగాణా ముద్దుబిడ్డ భారతరత్న, దివంగత పి.వి.నరసింహారావు 20 వ వర్ధంతి సందర్భంగా పాల్వంచ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు, సోమవారం పాల్వంచ అయ్యప్పనగర్ లోని రెవిన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో పి.వి.చిత్ర పటానికి కొత్వాల తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పి.వి. నరసింహరావు ప్రధానిగా ఆర్థిక సంస్కరణలకు ఊతమిచ్చి, దేశాన్ని ప్రగతి పధంలో నడిపించారన్నారు, పి.వి. ఆశయాలకనుగుణంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని కొత్వాల అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, లెడిమ్ కో ఆర్డినేటర్ బద్ది కిషోర్, పట్టణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, మెలిగ మహేష్, నాయకులు చింతా నాగరాజు, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, కాపర్తి వెంకటాచారి, హెచ్. మధు, కాపా శ్రీను, ఉండేటి శాంతివర్ధన్, బాషబోయిన అశోక్, మాలోత్ కోటి నాయక్, గంధం నరసింహారావు, కటుకూరి శేఖర్, బలగం కొండల రావు, వెంకట రత్నం, అజిత్, వేణు, దానియేలు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి స్థల పరిశీలన



*ఇల్లందు, డిసెంబర్ 23, ప్రజాజ్యోతి:*

ఇల్లందులో అత్యాధునిక హంగులతో కూడిన నూతన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని సోమవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేశ్ వీ. పాటిల్, డీఎంసి రవిబాబులు స్థలాన్ని పరిశీలించారు. నూతనంగా నిర్మించ తలపెట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి రహదారి, భద్రత తదితర అంశాలకు అనుగుణంగా దృష్టిలో ఉంచుకొని స్థల పరిశీలన చేయడం జరిగింది. అధికారులు త్వరితగతిన స్థలాన్ని ఎంపిక చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్. చంద్రబాను, ఇల్లందు సిఐ బత్తుల సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, డా. హర్షవర్ధన్, డా. మాధురి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్లు అంకె పాక నవీన్, ఆజామ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు శాంతి మార్గంలో పయనించాలి



*ఇల్లందు, డిసెంబర్ 23, ప్రజాజ్యోతి:*

ప్రతి ఒక్కరు శాంతి మార్గంలో పయనించాలని ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. వై. చిన్నప్పయ్య కోరారు. సోమవారం ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. వై. చిన్నప్పయ్య క్రిస్మస్ కేక్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి శాంతిని అందించిన ఏసుక్రీస్తు జీవితంలో అనేక కష్టాలు, నష్టాలు, అవమానాలను భరించి మరణించిన తర్వాత ప్రపంచమంతా ఏసుక్రీస్తును భగవంతుని కుమారునిగా నేడు ప్రపంచవ్యాప్తంగా విశ్వసిస్తుందని అనడానికి కారణం అతడు చూపించిన కారున్యం, శాంతి, ప్రేమ ప్రధాన అంశాలని, ప్రతి మనిషి జీవితానికి జోడించుకునప్పుడు శాంతి, సౌరభం వెల్లివిరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పి. ప్రభాకర్ రావు, డా. బి. శ్రీదేవి, పి. కృష్ణవేణి, డా. బి. నాగేశ్వర్ రావు, పి. వెంకటేశ్వర్లు, డా. రాకేష్ శ్రీరామ, టి. రాజు, బి. సరిత, టీ. సురేంద్ర కుమార్, ఎస్. ఈశ్వర్, డి. వెంకటేశ్వర్లు, టీ. శ్రీకాంత్, పి. లక్ష్మణ్ రావు వై. సుజాత, ఎస్. కె. ఇమామ్, ఎస్.కె. రియాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్ని రోజులని చదువుకోకుండా హాస్టల్లో ఉండాలి

*చంద్రుగొండ, డిసెంబర్ 23 ( ప్రజా జ్యోతి ):*

రోజులు గడుస్తున్నా కేజీబీవీ టీచర్ల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించకపోవడంతో తమకు పాఠాలు చెప్పేవారు లేక చదువుల్లో వెనుకబడుతున్నామని తెలుపుతూ కస్తూర్బా గాంధీ బాలికలు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. 15 రోజుల నుంచి ఉపాధ్యాయులు కళాశాలకు పాఠశాలకు రాకపోవడంతో చదువుల్లో వెనుకబడి రాబోయే పరీక్షల్లో ఫెయిలవుతావేమోనని ఆందోళన చెందుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా 10 ఇంటర్ చదువుతున్న విద్యార్థులు పరీక్షల సమయం దగ్గర పడుతుందని తాము ఆందోళనకు గురవుతున్నామని వెంటనే టీచర్ల సమస్యలు పరిష్కరించి తమకు బోధన చేసేలాగా చర్యలు చేపట్టాలని కోరారు.



## ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు

**-కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**



*ఇల్లందు, డిసెంబర్ 23, ప్రజాజ్యోతి:*

సెమీ క్రిస్మస్ వేడుకలను పట్టణంలోని 24 ఏరియా సింగరేణి కమ్యూనిటీ హాల్ నందు సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాదిలాగా ఈసారి సైతం అధికారికంగా ప్రభుత్వం క్రైస్తవ సోదరులకు విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై క్రీస్తు గొప్పతనం క్రిస్మస్ వేడుకలను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. దేశంలోనే అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతనిత్యయంతో ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర రావు, వార్డు కౌన్సిలర్లు, డిఎస్పి ఎన్. చంద్రభాను, సిఐ బత్తుల. సత్యనారాయణ, పాస్టర్లు డేవిడ్ రాజేశ్వరరావు, యేసు రత్నం, క్రైస్తవులు పాల్గొన్నారు.

## పాత పంచాయతీ ముద్దు, కొత్త పంచాయతీ వద్దు

*టేకులపల్లి, డిసెంబర్ 23, ప్రజాజ్యోతి:*

తెలంగాణ ప్రభుత్వం జారీచేసిన పంచాయతీలో పలు గ్రామాలు కలిపే ప్రక్రియలో భాగంగా 9 మైల్ తండ గ్రామపంచాయతీలో వెంకిట్యాతండా కలుపుతూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీనికి వ్యతిరేకంగా వెంకట్యా తండా పాత గ్రామపంచాయతీ అయిన బేతంపూడి లోనే కొనసాగుతాం, పాత పంచాయతీ మాకు ముద్దు, కొత్త పంచాయతీ వద్దు అని 1600 మంది గ్రామస్తులు లేఖ రూపంలో తెలిపారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యకు, జిల్లా కలెక్టర్ జితేష్ ఈ పాటిల్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగోత్ లక్పతి, దరావత్ హుస్సేన్, టి. నరేష్, బి. జయరాం, భాస్కర్, బాలు, మహేందర్, బాబురావు, చందు, శ్రీను, బద్రు, రాములు పాల్గొన్నారు.

## విద్యార్థుల అంతర్గత సామర్థ్యాలను ఉపాధ్యాయులు వెలికి తీయాలి

**మండల విద్యాశాఖ అధికారి తోటమళ్ళ రమ**



*భద్రాచలం టౌన్, డిసెంబర్ 23(ప్రజాజ్యోతి )*

విద్యార్థుల అంతర్గత సామర్థ్యాలను ఉపాధ్యాయులు వెలికి తీయాలని భద్రాచలం ఎం ఈ ఓ రమాదేవి అన్నారు . సోమవారం పట్టణంలోని జగదీశ్ కాలనిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలని సందర్శించారు. ఒకటో, రెండవ తరగతి విద్యార్థుల నోట్ బుక్స్ ని పరిశీలించి, జిల్లా కలెక్టర్ సారధ్యంలో జిల్లాలో అన్ని మండలాలకు అందచేసిన నోటు పుస్తకాలు విద్యార్థులకు ఉపయుక్తంగా ఉందని అన్నారు . మూడో తరగతి గణిత భోదనని పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న అంతర్గత సామర్థ్యాలను వెలికి తీయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అని, విద్యార్థులకు సంబంధించిన అపార్ ఐడీ కార్డులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్, మండల స్ట్రాంగ్ టీచర్ రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుంది

**ఇందిరమ్మ మోడల్ హౌస్ శంకుస్థాపన**





*టేకులపల్లి, డిసెంబర్ 23, ప్రజాజ్యోతి:*

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సోమవారం టేకులపల్లి మండలం తహసీల్దార్ కార్యాలయం ఆవరణ నందు ఇందిరమ్మ మోడల్ ఇంటికి నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ,భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్. వి.పటేల్ భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగ భవాని ఎంపీడీవో రవీందర్ రావు, ఎంపీఓ గణేష్ గాంధీ, హౌసింగ్ డి ఇ వెంకటేశ్వర్లు, ఏఈ డేవిడ్,సిఐ తాటిపాముల సురేష్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ గారు, మాజీ ప్రజాప్రతినిధులు,మండల అధ్యక్షులు భూక్యా దేవనాయక్,విద్యుత్ శాఖ ఏ ఈ దేవా,భుజ్జి కన్నయ,శివాజీ, బానోత్ హరి, బోసు, హరీశ్,భూక్యా తులసీ రాం, పుణ్యా, వెంకటేష్, ఐ వై సి మండల ప్రెసిడెంట్ మూడు పవన్, మండల నాయకులు ఈది గణేష్, పోశాలు,రెడ్యా నాయక్,బండ్ల రజినీ, ఇస్లావత్ గణేష్,సంజయ్,బండ్ల శ్రీను,శంకర్,రవి,సర్దార్, సుదీప్ గణేష్,వెంకట్,రమేష్,హనుమంతు, భాస్కర్,రాందాస్,కాలే ప్రసాద్,సుధాకర్,బొడ్డుఅశోక్,ఉదయ్,బద్రు,రామకృష్ణ,ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఆర్టీల సమస్యలను సత్వరమే పరిష్కారం చేయాలి

**సీఆర్టీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి**

**పి డి ఎస్ యు డివిజన్ కార్యదర్శి మునిగేలా శివప్రశాంత్**



*భద్రాచలం టౌన్, డిసెంబర్ 23(ప్రజాజ్యోతి )*

సీఆర్టీల సమస్యలను సత్వరమే పరిష్కారం చేయాలని ,సీఆర్టీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని పి డి ఎస్ యు డివిజన్ కార్యదర్శి మునిగేలా శివప్రశాంత్ డిమాండ్ చేసారు . భద్రాచలం పట్టణంలోని ఐటిడిఏ ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ టీచర్లు రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థని నాశనం చేశాయని , విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో , టీచర్స్ కి జీతభత్యాలు ఇచ్చే విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయాని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ జిల్లాలలో పేదవిద్యార్థులకు నాణ్యమైన విద్య అందరికి అందించడంలో ముందుండే కాంట్రాక్ట్ టీచర్లకు గత ఆరు నెలల నుండి జీతాలు ఇవ్వకుండా అనేక ఇబ్బందులు పెడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలో రాకముందు హామీలు ఇచ్చి గద్దెనెక్కి తర్వాత హామీలను గాలికి వదిలేసారని అన్నారు. ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ టీచర్లని పర్మినెంట్ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చెప్పిన, రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని అమలు చేయకుండా టీచర్లని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం. గిరిజన శాఖ మంత్రిని నియమించకపోవడం. దుర్మార్గమైనటువంటి చర్యని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 2100మంది కాంట్రాక్ట్ టీచర్స్ పనిచేస్తున్న వారి ఉద్యోగ భద్రత జీతభత్యాలు ఏమాత్రం పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగు రోజుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆశ్రమ పాఠశాల టీచర్స్ సమ్మె చేస్తున్నా చదువులు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పుడు యూనిట్ టెస్ట్ లు ఎగ్జామ్స్ ఉన్నప్పటికీ చదువులు లేక ఎగ్జామ్ ఎలా రాయాలో తెలియక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ టీచర్స్ వారితో చర్చలు జరిపి సమస్యలు పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం చేయని ఎడల పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ఆశ్రమపాఠశాల విద్యార్థుల్ని సమీకరించి రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# విశ్వహిందూ మహాసంగ్ తెలంగాణ అధ్యక్షుడుగా మద్దిశెట్టి

**నియమించిన బి.జె.ఎం.సి నాయకులు బిశ్వప్రియ రాయ్ చౌదరి. ఆర్నాబ్ చటర్జీ**





*జూలూరుపాడు, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి )*

జూలూరుపాడు మండల కేంద్రంలోని ఎల్లంకి గార్డెన్ లో సోమవారం విశ్వహిందూ మహాసంగ్ ఆధ్వర్యంలో సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన కేంద్ర బీజేపీ బీజేఎంసి బిశ్వరాయి చౌదరి ,ఆర్నాబ్ చటర్జీ లకు ఆ పార్టీ కార్యకర్తలు డప్పు వాయిద్యాలతో పూలు చల్లుతూ స్వాగతం పలికారు వారిద్దరిని సభ వద్దకు తోడుకొని వచ్చారు సభ వద్దకు వచ్చిన బీజేపీ బీజేఎంసీ నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం సభలో మాట్లాడిన నాయకులు హర్షద్వానాల మధ్య తెలంగాణ హిందూ మహాసంగ అధ్యక్షుడుగా మద్దిశెట్టి సామెలను నియమిస్తున్నట్లు ప్రకటించడంతో కార్యకర్తలు కరతాల ధ్వనులతో సంతోషం వ్యక్తం చేశారు మద్దిశెట్టి సామేలు సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తి అని ద్వారా మహిళా సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయిస్తామని అన్నారు. ఈ సందర్భంగా మద్దిశెట్టి సామేలు కేంద్ర నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు తనకు అప్పగించిన పదవికి తగిన న్యాయం చేస్తానని మద్దిశెట్టి సామేలు ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉంటాడని చెప్పారు. తన కార్యకర్తలు కష్టపడి నాలుగు జిల్లాల నుంచి వాహనాల్లో వచ్చారని ఇండ్లు లేని సమస్యతో బాధపడుతున్న వీరికి గత పది సంవత్సరాల నుంచి ఇండ్లు కోసం ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తున్న నేటి వరకు ఇండ్ల గురించి మాట్లాడలేదని అన్నారు పూజారులకు సంబంధించి భృతి కోసం ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికీ ఇందిరమ్మ ఇల్లు వస్తాయనే నమ్మకం లేదని కేంద్ర ప్రభుత్వం నుంచి ఇండ్లు తెచ్చే ప్రయత్నం చేస్తానని అన్నారు. తాను కొత్తగూడెంలో సభ ఏర్పాటు చేయదలచిన సమయంలో కొందరు మద్దిశెట్టి సామేలు బిజెపి నాయకుడు కాదని సభను అడ్డుకున్నారని కానీ ఈరోజు బీజేపీ నాయకుల సమక్షంలో సభ ఏర్పాటు చేస్తే అడ్డుకోవడానికి ఎవరూ రాలేదని ప్రశ్నించారు. మద్దిశెట్టి సామేలు జనాల మనిషని తనను ఎవరు ఏం చేయలేరని అన్నారు ఈ సందర్భంగా బీజేఎంసీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ వృద్ధులకు ఐదు లక్షల కార్యక్రమం అమలు తీరిపై వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడెం సీతా కుమారి. కొదురుపాక నిర్మల భూక్య రవి వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు

# ఇల్లందులో సింగరేణి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు





**ఇల్లందు, డిసెంబర్ 23, ప్రజాజ్యోతి:**

సిరుల తల్లి సింగరేణి 135వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పుట్టినిల్లయిన ఇల్లందులో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జియం కార్యాలయంలో ఏరియా జియం వీసం కృష్ణయ్య జెండాను ఆవిష్కరించారు. అనంతరం వివిధ విభాగాల్లో అధికారులు జెండాలను ఆవిష్కరించారు. అదేవిధంగా మండలంలోని తిలక్ నగర్ పంచాయతీ పూసపల్లి గ్రామంలోని పైలాన్ వద్ద జియం జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా జియం మాట్లాడుతూ సింగరేణి పుట్టినిల్లయిన ఇల్లందులో ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం సంతోషకరంగా ఉందన్నారు. ఇల్లందు మనుగడకు ఎలాంటి డోకా లేదని, త్వరలో జెకె5 ఓసి పొడగింపు ప్రాజెక్టు పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. అదేవిదంగా ఇల్లందు భవిష్యత్ కోసం ప్రభుత్వం సానుకూలంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, పిఓలు కృష్ణమోహన్ రావు, గోవిందరావు, ఏరియా ఇంజనీర్ నరసింహారాజు, డివైజియం (పర్సనల్) జీవి. మోహన్ రావు, అధికారుల సంఘ అధ్యక్షుడు శివ ప్రసాద్, జేకే5 ఓసి మేనేజర్ పూర్ణచందర్, పర్యావరణాధికారి ధనుంజయ్ రెడ్డి, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, పర్సనల్ ఆఫీసర్ సాయి స్వరూప్, పలువురు అధికారులు, ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కె. సారయ్య, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్, గుర్తింపు సంఘ ఉపాధ్యక్షుడు ప్రాతినిధ్య సంఘ ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, పూసపల్లి గ్రామ ప్రజలు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పిల్లలకు స్కూల్ బ్యాగులు పంపిణీ



**టేకులపల్లి, డిసెంబర్ 23, ప్రజాజ్యోతి:**

టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. అమెరికాలో స్థిరపడిన కొత్తగూడానికి చెందిన తూనుగుంట్ల శిరీష తానా ఫౌండేషన్ ద్వారా అమెరికా నుంచి ఈ స్కూల్ బాగ్స్ సమకూర్చారు. బొమ్మనపల్లి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ పొగాకు లక్ష్మి, హెచ్ ఎం,ఎం.జ్యోతిరాణి, టీచర్ జర్పుల పద్మ, ఎన్నారై పేరెంట్స్ కమిటీ మెంబర్ మిట్టపల్లి పాండురంగారావు, కొత్తగూడెం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కొదుమూరి శ్రీనివాసరావు, కొత్తగూడెం ఆర్య వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కంభంపాటి రమేష్, ఎన్నారై ఫౌండేషన్ ప్రోగ్రామ్స్ కమిటీ మెంబర్ లగడపాటి రమేష్, కొర్రా శ్రీను, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా పింగళి జన్మదిన వేడుకలు

**ఇల్లందు, డిసెంబర్ 23, ప్రజాజ్యోతి:**

ఇల్లందు నియోజకవర్గం, పట్టణ మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడు, పింగళి హోండా షో రూమ్ అధినేత, యువజన కాంగ్రెస్ నాయకుడు పింగళి నరేష్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పింగళి హోండా షోరూమ్ లో జన్మదిన కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో మరెన్నో పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. మున్నూరు కాపు బలోపేతంతో పాటు ఇటు వ్యాపారం, అటు రాజకీయాల్లో చురుకుగా పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, వడియాల చిట్టిబాబు, నెలవెల్లి నరసింహారావు, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, మున్నూరు కాపు కులస్తులు పగడాల చందు, పోతులూరి మాధవ రావు, పెద్దినేని రామకృష్ణ, కూతురు అరుణ్, రాజూరి వైశాక్, ముద్రగడ అఖిల్, రాహుల్, మున్నూరు కాపు సభ్యులు, యువత, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



# ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

### –సీఆర్టీల రిలే నిరాహారదీక్షలకు ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ మద్దతు

**భద్రాచలం, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం సీఆర్టీలకు ఇచ్చిన హామీలను తక్షణమే నిలబెట్టుకోవాలని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం భద్రాచలం ఐటీడీఏ వద్ద గత కొన్ని రోజులుగా డిమాండ్లను పరిష్కరించాలని సీఆర్టీలు చేస్తున్న నిరాహారదీక్షలకు ఆమె మద్దతు పలికారు. ఈ సందర్భంగా హరిప్రియా నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సీఆర్టిల సమస్యల పరిష్కారం కోసం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషిచేశారని, ప్రభుత్వం మారడంతో ఆ సమస్యలు సమస్యలుగానే మిగిలిపోయాయన్నారు. ఎన్నికలకు ముందు ధర్నాల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెగ్యులర్ చేస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యలను గాలికొదిలేశారని, ఇప్పుడు సీఆర్టీలు ఆందోళన బాట పట్టారని ప్రభుత్వ వైఫల్యాన్ని గుర్తుచేశారు. అసెంబ్లీలో రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ద్వారా ఈ సమస్యను ప్రస్తావించి సీ ఆర్టిలకు న్యాయం జరిగేలా చూస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గుగులోతు రవికుమార్ ట్రెజర్ వెంకట్, ఐటీడీఏ ఇన్వార్డ్ రాజేష్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు సక్రం, వీరన్న, రాష్ట్ర నాయకులు హరీరామ్ సర్వేష్, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ

**భద్రాచలం, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి:**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలోని మూలవరులకు హైదరాబాద్ కు చెందిన భక్తులు రూ.30లక్షలతో తయారు చేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక గొడుగులను అర్చకులు స్వామి వారికి ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి బేడా మండపంలో నిత్యకల్యాణాన్ని జరిపారు.



## ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు



**పాల్వంచ, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి ):**

పట్టణ పరిధి మార్కెట్ ఏరియాలోని స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో సోమవారం గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ జి భాస్కర్ రావు, ప్రిన్సిపాల్ జి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి తన మేధస్సుతో భారత దేశ కీర్తిని ప్రపంచ గణిత శిఖరాల పై ఎగురవేసిన గొప్ప గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ అని, సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధికి గణిత శాస్త్రం మూల స్తంభం అని, ఆయన ఆలోచనలు ఫార్ములాలు అద్భుతమని, సంఖ్యలు కూడా మాట్లాడుతాయని నిరూపించిన గొప్ప మేధావి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గణిత అధ్యాపకులు డి సత్య ప్రసాద్, జి స్వాతి ని ఘనంగా సన్మానించినారు. విద్యార్థులు ప్రదర్శించిన గణిత ప్రదర్శనలు ప్రతి ఒక్కరిని విశేషముగా ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి స్వరూప, జి రమాదేవి, ఝాన్సీ, కె మహేశ్వరి, ఎస్ ప్రశాంతి, శ్వేత, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## 26న కొత్తగూడెంలో సిపిఐ వసంతోత్సవ ర్యాలీ



**లక్ష్మీదేవిపల్లి డిసెంబర్ 23 ప్రజాజ్యోతి :**

భారత కమ్యూనిస్టు పార్టీ వందో ఏట అడుగుపెడుతున్న సందర్భంగా ఈ నెల 26న సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో వసంతోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా సమితి సభ్యులు, కొత్తగూడెం పట్టణ సహాయ కార్యదర్శి కంచర్ల జమలయ్య తెలిపారు. స్థానికి సిపిఐ కార్యాలయం 'శేషగిరిభవన్'లో సోమవారం జరిగిన కొత్తగూడెం పట్టణ కార్యవర్గ సభ్యులు, ముఖ్య నాయకుల సమావేశంలో జమలయ్య మాట్లాడుతూ భారత దేశంలో వందేళ్ల చరిత్రగల ఏకైక పార్టీ సిపిఐ అని, స్వతంత్ర పోరాటంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందని, స్వతంత్ర అనంతర దేశ నిర్మాణంలోనూ కీలక భూమిక పోషించిందని తెలిపారు. వసంతోత్సవాల సందర్భంగా అన్నివార్డుల్లో జెండావిష్కరణలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ర్యాలీకి పార్టీ శ్రేణులు అధికసంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో భూక్యా శ్రీనివాస్, నిమ్మగడ్డ వెంకటేశ్వర రావు, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, జహీర్, ప్రభాకర్, ఎర్రబెల్లి శంకర్, నేరెళ్ల శ్రీనివాస్, దాట్ల శ్రవణ్, ఇర్ఫాన్, నేరెళ్ల రమేష్, అజయ్, విజయ లక్ష్మి, భాగ్యలక్ష్మి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**టేకులపల్లి, డిసెంబర్ 23, ప్రజాజ్యోతి:**

మండలంలోని బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ ట్రీ వద్ద శాంతా క్లాస్ ను కొలువు తీర్చి విద్యార్థులకు స్కూల్ హెచ్ఎం, ఎం.జ్యోతి రాణి యేసు క్రీస్తు యొక్క జననం, చరిత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఎం.డి.ఎం వర్కర్స్ సరోజా, పార్వతి పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన



**టేకులపల్లి, డిసెంబర్ 23,ప్రజాజ్యోతి:**

మండలంలోని ముత్యాలంపాడు ఎక్స్ రోడు లో 33/11కె.వి. విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి కొరకు స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి తాసిల్దార్ నాగ భవాని , జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ , మండల అధ్యక్షులు దేవానాయక్, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఈది గణేష్, రెడ్యానాయక్, పోషాలు, బానోత్ రవి, సర్దార్, కాలే ప్రసాద్,రాందాస్, నాగేశ్వరరావు, శివ లాల్,సుదీప్,హనుమంతు, మూడు గణేష్,శివాజీ,కోటి,వెంకట్,రమేష్ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోడు భూముల్లో విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలి. మాజీ ఎమ్మెల్యే



**టేకులపల్లి, డిసెంబర్ 23,ప్రజాజ్యోతి:**

పోడు భూముల్లో విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలని,బోర్లు వేసుకునేందుకు అనుమతులు ఇవ్వాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు ఆధ్వర్యంలో ఐటీడీఏ అధికారులకు రైతులు వినతి పత్రం అందజేశారు . వారు మాట్లాడుతూ మండలంలోని తుమ్మలచేలక , చంద్రుతండా రైతులు వ్యవసాయం చేసుకోవడానికి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, పోడు పట్టాలు లేని భూములను సాగు చేస్తుంటే ఫారెస్ట్ అధికారులు ఇబ్బంది పెడుతున్నవైనంలో పోడు భూములకు పట్టాలను , ఆ భూములలో బోర్లు వేసుకోవడానికి పర్మిషన్లు, అలాగే విద్యుత్ కనెక్షన్ అందించి రైతులకు అండదండగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్యా రాజా నాయక్, పూల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్ లొ ఘనంగా ఫార్మర్స్ డే

**భద్రాచలం టౌన్, డిసెంబర్ 23(ప్రజాజ్యోతి )**

భద్రాచలం పట్టణం లోని శ్రీ చైతన్య స్కుల్ లొ ఫార్మర్స్ డే ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపుల్ మధు, ఇతర అద్యాపక బృందం కలసి రైతులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిఫల్ మధు మాట్లాడుతూ వ్యవసాయదారుల గురించి, వ్యవసాయం గురించి విద్యారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులు మాదిరెడ్డి కృష్ణ మోహన్ ,వెంకట రామయ్యను ప్రిన్సిపల్,స్కూల్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లొ రైతులు మాట్లాడుతూ వ్యవసాయంలోని కష్టములను,వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియ చేసారు.వారిని ఫార్మర్స్ డే సందర్భంగా వారిని గుర్తించి సన్మానించినందుకు రైతులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# దాతల సహకారంతో పాఠశాల అభివృద్ధి

**బూర్గంపహాడ్,డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి ):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ఇరవెండి గ్రామంలోని ఎంపియుపిఎస్ పాఠశాలను దాతల సహకారంతో అభివృద్ధి చేశారు.ఈ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన దాత అయిన గ్రామ పెద్దలు తాళ్లూరి పంచాక్షరయ్య, ఐటిసిపిఎస్పీడీ అడ్మినిస్ట్రేటివ్ చంగల్ రావు,ఎమ్మెస్కే మేనేజర్ జయప్రకాష్ గీతాంజలి ప్రవళిక పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధికి తాళ్లూరి ట్రస్ట్ చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య 5లక్షలు,వాసిరెడ్డి రాజా వారి స్నేహితుల ద్వారా సేకరించిన 2లక్షల 55వేలు, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామస్తులు ద్వారా సేకరించిన 2లక్షలు మొత్తం తొమ్మిది లక్షల 55వేల రూపాయలు విరాళాలు అందించారని తెలిపారు.ఈ విరాళాలతో పాఠశాలలో కళా వేదిక, ఆఫీస్ రూమ్ స్టాఫ్ రూమ్ కంప్యూటర్ రూమ్, ప్లైవుడ్ కన్స్ట్రక్షన్, విద్యుద్దీకరణ, పాఠశాల అంతటా పెయింటింగ్ తదితర పనులను దాతల సహకారంతో పూర్తి చేసినట్లు తెలిపారు.కళావేదిక, ఆఫీస్ రూమ్,స్టాఫ్ రూమ్, కంప్యూటర్ రూమ్ లను తాళ్లూరి పంచాక్షరయ్య రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. అలాగే ఐటిసి నిర్మించిన హ్యాండ్ వాష్ స్టేషన్ ఐటీసీ చీఫ్ మేనేజర్ వెంగళరావు, ఐటీసీ ఎంఎస్కే మేనేజర్ జయప్రకాష్ ఐటిసి ఎంఎస్ కెపిఓ గీతాంజలి,ప్రవల్లిక రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా తాళ్ళూరి పంచాక్షరయ్య మాట్లాడుతూ ఈ పాఠశాల స్థల సేకరణకు నేను ప్రయత్నం చేశానని ఆ తర్వాత గ్రామస్తులు ఐటిసి భాగస్వామ్యంతో ఇంతింతై వటుడింతై అన్నచందంగా ఈ పాఠశాల దినదిన ప్రవర్తమానమయిందని ఐక్యమత్యంతో పని చేస్తే పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపించవచ్చని అన్నారు. విద్యార్థులందరూ కష్టపడి చదువుకొని మంచి స్థాయికి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వాసిరెడ్డి రాజా, వల్లూరిపల్లి వంశీ కృష్ణ, కర్నాటి రామయ్య, మహంకాళి సత్యం, మాడిపాటి రఘు, ప్రధానోపాధ్యాయులు ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు సుధాకర్, గోపీచంద్, జగన్, తులసి, రమణకుమారి, అంగన్వాడి టీచర్లు, గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## వలస ఆదివాసీలకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వాలి

–గిరిజనులకు పోడుపట్టాలివ్వాలి

త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలి

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన, ఐటీడీఏ ఎదుట నిరసన




**భద్రాచలం, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి ):**

జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీలందరికీ ఆంక్షలు లేని షెడ్యూల్ తెగ కులధృవీకరణ పత్రాలు ఇవ్వాలని, గిరిజనులు సాగుచేసుకుంటున్న పోడు భూములకు పట్టాలిచ్చి త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో జాతీయ నాయకులు, మాజీ ఎంపీ మిడియం బాబూరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం పార్టీ కార్యాలయం నుంచి భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి ఐటీడీఏ ఎదుట ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రం ఐటీడీఏ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మిడియం బాబూరావు మాట్లాడుతూ జీవనోపాధి కోసం చత్తీస్ గఢ్ నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు వచ్చి 50 ఏళ్లుగా దండకారణ్యంలో ఎలాంటి వసతులు లేకుండా జీవనం సాగిస్తున్న వలస ఆదివాసీల పట్ల ప్రభుత్వం సవతితల్లి ప్రేమ చూపుతుందని మండిపడ్డారు. సగటు మానవునికి ఉండే హక్కులు పాలకులు తెలుసుకుని పాలించాల్సి ఉందని హితవు పలికారు. 50 ఏళ్ల క్రితం వలస వచ్చి ఉంటున్న ఆదివాసీ గిరిజనులకు 2021 వరకు షెడ్యూల్ తెగ కులధృవీకరణ పత్రాలు ఇచ్చి ఇప్పుడు ఇవ్వకపోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్ర ఉందని ఆయన విమర్శించారు. తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు సున్నం గంగ, మడివి రమేష్, గౌరి నాగేశ్వరరావు, కొమరం కాంతారావు, ఉపగోవర్ధన్, కారం నరేష్, కొమరం చంటి, దొడ్డి హరి, నాగవర్మ, బాబూరావు, లక్ష్మయ్య, పాడియం పవన్, సీఐటీయూ నాయకులు ఎంబి నర్సారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గడ్డం స్వామి, కనితి సీత, కూసం లక్ష్మయ్య, ఆదివాసి వలస గిరిజనులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందజేయాలి

–గిరిజన దర్బార్ లో డీడీ మణెమ్మ



**భద్రాచలం, డిసెంబర్ 23 ప్రజాజ్యోతి:**

ఐటీడీఏ ద్వారా ప్రవేశ పెడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి అందేలా యూనిట్ అధికారులు కృషిచేయాలని ఐటీడీఏ డీడీ మణెమ్మ అన్నారు. సోమవారం ఐటీడీఏలో గిరిజన దర్బార్ నిర్వహించి గిరిజన గ్రామాల నుంచి గిరిజనులు తీసుకువచ్చిన అర్జీలను డీడీ మణెమ్మ స్వీకరించి తన పరిధిలో సమస్యలను వెంటనే పరిష్కరించి మిగిలిన వాటిని అధికారులకు పంపి పరిష్కరించేలా చూడాలన్నారు. ఆదివాసీ గిరిజన గ్రామాల్లో నివసించే నిరుపేద గిరిజన కుటుంబాలకు జీవనోపాధి కల్పించడానికి ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించడమే ఐటీడీఏ లక్ష్యమన్నారు. ట్రైకార్ ద్వారా సబ్సిడీ రుణాలు, పోడు భూములు, వ్యక్తిగత సమస్యలు, స్వయం ఉపాధి పథకాల రుణాలు, పట్టాభూములకు రైతుబంధు, జీవనోపాధి పెంపొందించేందుకు ఆర్థికసాయం, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక సాయం, గురుకులం సీట్లు, పై చదువులకు ఆర్థికసాయం కోసం అర్జీలు వచ్చినట్లు తెలిపారు. గిరిజనదర్బార్ లో వచ్చిన ఆర్జీలు ఆన్లైన్ చేయించి ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి ప్రతి గిరిజన కుటుంబానికి విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ ఈఈ తానాజీ, ఆర్సీవో గురుకులం నాగార్జునరావు, ఎస్వీ భాస్కరన్, డిటీఆర్ ఓఎస్ఆర్ లక్ష్మి నారాయణ, ఏపీవో పవర్ ఏఈ మునీర్పాషా, మేనేజర్ ఆదినారాయణ, హెచ్డవో లింగానాయక్, ఐసీడీఎస్ సూపర్వైజర్ సుశీల, వివిధశాఖల సిబ్బంది మమత, స్వాతి, మణికుమారి, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

–ఐటీడీఏ డిడికి వినతి

**భద్రాచలం, టౌన్ డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి ):**

గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న డైలీవేజ్ కాంట్రాక్టు వర్కర్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ పట్టణ కన్వీనర్ ఎంబి. నర్సారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐదు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఐటీడీఏ డీడీ మణెమ్మను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా కార్మికుల జీవితాలతో ఆటలాడుతున్నారని విమర్శించారు. గత ఐదునెలలుగా వేతనాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, వేతనాలు అందక కార్మిక కుటుంబాలు దుర్భరంగా మారాయని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని, లేనిపక్షంలో భవిష్యత్తో సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గడ్డం స్వామి, నాగరాజు, సంఘ నాయకులు హరిలాల్, మంగమ్మ, ఈశ్వర్, సుబ్బయ్య, సావిత్రి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ కార్పొరేషన్ సబ్సిడీ నిధులు విడుదల చేయాలని వినతి ప్రతం అందజేత

పాల్వంచ,డిసెంబర్23(ప్రజా జ్యోతి):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ గారికి, సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు భద్రు నాయక్ ఆధ్వర్యంలో పలు సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఎస్టీ కార్పొరేషన్ సబ్సిడీ నిధులు విడుదల చేయాలని 2020లో అప్పటి ప్రభుత్వం టిఆర్ఎస్ ఆన్లైన్లో ఇచ్చి లబ్ధిదారుల ఎంపిక చేసింది చాలామందికి చెక్ జనరేట్ అయి ఉన్నాయి, 2024 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న కూడా ఇప్పటికీ సబ్సిడీ నిధులు జమకాలేదు కాబట్టి అట్టి



సబ్సిడీ నిధులు వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని రాష్ట్ర విద్యార్థి నాయకుడు ఆన్స ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే జిల్లాలోని మిషన్ భగీరథలో పాల్వంచ మండలంలోని స్థానికులను గుర్తించి ఎంపిక చేయాలన్నారు లేబర్ యాక్ట్ ప్రకారం కార్మికులకు సరైన టైంలో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భద్రు నాయక్ రాష్ట్ర నాయకులు నగేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, యువసేన జిల్లా అధ్యక్షులు ప్రతాప్ నాయక్, పాల్వంచ మండల యువసేన అధ్యక్షులు విద్యాసాగర్ లక్ష్మీ దేవి, మండల యువసేన అధ్యక్షులు గణేష్ నాయక్,జిల్లా గౌరవ అధ్యక్షులు బిచా నాయక్,రాజా నాయక్,వీరేందర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలలలో సెమీ క్రిస్మస్ సంబరాలు







ములకలపల్లి, డిసెంబర్23, ప్రజాజ్యోతి:

మండలంలోని జగన్నాధపురం గ్రామంలో గల వివేకానంద విద్యానికేతన్, మండల కేంద్రంలోని జీవనజ్యోతి స్కూల్ లలో సోమవారం సెమీ క్రిస్మస్ సంబరాలను ఘనంగా నిర్వహించారు. వివేకానంద విద్యాలయం కరస్పాండెంట్ సున్నం ప్రసాద్, జీవనజ్యోతి స్కూల్ ప్రిన్సిపాల్, జీవన జ్యోతి ప్రిన్సిపాల్ జయంత్ లు విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలను ప్రారంభించారు. ఆయా పాఠశాల లలో చిన్నారులచే వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. క్రిస్మస్ ప్రాముఖ్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం - కొత్వాల

పాల్వంచ, డిసెంబర్23 (ప్రజాజ్యోతి ):

రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగిస్తున్నదని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్,డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా పాల్వంచ మండల పరిధిలోని సంగెం గ్రామంలోని రైతులను కొత్వాల సన్మానించారు,ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అన్నదాతలు ఆనందంగా ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అన్నారు,ఒకే దఫా



రెండు లక్షల రుణమాఫీతో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 21వేల కోట్ల రుణ మాఫీ చేసిందన్నారు, సన్న ధాన్యం పై క్వింటాలుకు 500రూపాయల బోనస్, రైతు భీమా వంటి పథకాలతో రైతు ప్రభుత్వంగా నిలిచిందాన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రైతులకు అన్నీ విధాలా లబ్ది చేకూరుతుందని కొత్వాల అన్నారు,ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు,రైతులు గంగుల వెంకటేశ్వరరెడ్డి,అప్పోజు సత్యనారాయణ,నస్కూరి రమేష్, గంగుల సత్యనారాయణ రెడ్డి,దనుగూరి వెంకన్న,దనుగూరి సురేష్,బాలరాజు, మస్తాన్,భగవాన్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఫ్ టి యు మండల నూతన కార్యవర్గం ఎన్నిక

## అధ్యక్ష కార్యదర్శి గా మూడు బిచ్చు, ఈసం సంపత్

టేకులపల్లి,డిసెంబర్23, ప్రజాజ్యోతి :

తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు ) టేకులపల్లి మండల అధ్యక్ష కార్యదర్శి గా మూడు బిచ్చు . ఈసం సంపత్ లను ఎన్నుకున్నట్లు ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నూతనంగా ఏర్పడిన కమిటీ కృషి చేయాలని కనీస వేతనాలు అమలుకై మల్టీపర్పస్ విధానం రద్దుకై కార్మికుల పర్మనెంట్ పై చిత్తశుద్ధితో ఉద్యమించాలని ఆయన కోరారు. మండలంలో బలమైన గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ కోసం కృషి చేయాలని కోరారు .అధ్యక్ష కార్యదర్శులతో పాటు నూతనంగా ఎన్నికైన కార్యవర్గం కార్మిక పక్షాన ఉద్యమించి సంఘ అభివృద్ధి కోసం పాటు పాడాలని కోరారు.

## అక్రమంగా నిల్వ చేసిన సీజ్





ములకలపల్లి, డిసెంబర్23, ప్రజాజ్యోతి:

మండలంలోని ఆనందపురం శివారులోని అక్రమంగా నిల్వ చేసిన ఇసుక నిల్వను సోమవారం రెవిన్యూ అధికారులు సీజ్ చేశారు. స్థానిక తహశీల్దార్ గుడ్ల పుల్లారావు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఆనందపురం శివారులో నిబంధనల కు విరుద్ధంగా ఇసుక నిల్వ చేశారనే సమాచారం మేరకు నాయబ్ తహశీల్దార్ భాగ్యలక్ష్మి, ఆర్ ఐ బాదావత్ భద్రులతో సంఘటనా స్థలానికి వెళ్లి అక్రమంగా నిల్వ చేసిన 10 టాక్టర్ల ఇసుకను సీజ్ చేసి లారీల సహాయంతో తహశీల్దార్ కార్యాలయానికి తరలించినట్లు ఆయన తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ఇసుక, మట్టి అక్రమ రవాణా కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మొక్కలు నాటిన గ్రీన్ భద్రాద్రి సభ్యులు



భద్రాచలం టౌన్, డిసెంబర్23(ప్రజాజ్యోతి )

పట్టణం లోని గల అభయాంజనేయ పార్క్ నందు అత్యధిక పోషక విలువలు కల్గిన పి కె ఏమ్ మునగమొక్కల రకాలను గ్రీన్ భద్రాద్రి సభ్యులు డాక్టర్ గోళ్ల భూపతి రావు పార్క్ లో నాటారు. ఈ సందర్భగా గోళ్ళ అయన మాట్లాడుతూ మునగ ఆకులో ఎన్నో అనారోగ్యాలను నిరోధించ గల శక్తి ముఖ్య పోషకాలు పుష్కలంగా వున్నట్లు అంతేకాకుండా విటమిన్ సి, కాల్సియం, ప్రోటీన్ ఐరన్ అమెనో ఆసిడ్స్ కూడా ఉన్నట్లు తెలియజేశారు. ఈ సందర్భగా భద్రాద్రి వాసులు కు విజ్ఞప్తి ప్రతి ఇంటిలో ఒక మునగ మొక్కను పి కె ఏమ్ 1 రకంను నాటి నాణ్యమైన మునగ కాయలు మునగ ఆకులును రోజు వారి వంటకాలలో వాడుకోవాలని కోరారు. అమెరికా,కెనడా దేశాలలో కూడా మునగ ఆకును పొడిచేసి కారం కలిపి ఆహారంలో ఒక భాగంగా వాడుతున్నారని తెలిపారు ఈ కార్యక్రమం లో విజిలెన్స్ కమిటీ మెంబర్ ఎల్ వెంకటేశ్వర్లు , గ్రీన్ భద్రాద్రి మాజీ అధ్యక్షుడు రామిసెట్టి కృష్ణార్జున రావు, సంఘ సేవకుడు కడలి నాగ రాజు పాల్గొన్నారు..